ద్రావిడ విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ విభాగం బి.ఎన్.కళావతి ఆధ్వర్యంలో "బిగ్ డేటా టెక్నాలజీస్ అప్లికేషన్స్" అన్న అంశంపై రెండు రోజుల యు.జి.సి జాతీయ సదస్సును ఎమెనో భవనంలో బుధవారం ప్రారంభించారు. ఈ సదస్సుకు వర్శిటీ వీసీ ఆచార్య ఇ.సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బిగ్ డేటా ప్రాజెక్టు, బిగ్ డేటా అనలైటిక్స్ కోర్సులు చేసినట్లైతే భారతదేశంలో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు కష్టపడే తత్వం, కంప్యూటర్‌పై ఆసక్తి, నిబద్ధత, కొత్త పద్ధతులను కనుక్కోవాలనే కోరిక ఉన్నట్లైతే మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ప్రపంచ దేశాలలో పురుషులతో పాటు స్త్రీలు కూడా కంప్యూటర్స్ పరిజ్ఞానం కలిగి కంప్యూటర్స్‌కు సంబంధించిన కంపెనీల్లో సీఈవోలుగా పదవులు చేపడుతున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. భారతదేశానికి చెందిన సత్యానాదెండ్ల, శివనాడార్, సుదరం పిచ్చైలు ప్రముఖ దిగ్గజ కంపెనీల్లో సీఈవోగాలు "సత్యం శివం సుందరం" లాగా మన భారతదేశానికి కీర్తిప్రతిష్టలు తెచ్చారన్నారు.

ఈ సదస్సులో కీలకోపన్యాసం ఇచ్చిన వోయిర్ సాఫ్ట్‌వేర్ ప్రైవేట్ లిమిటెడ్ ఫౌండర్ అండ్ సీఈవో అమర్ శర్మ మాట్లాడుతూ... బిగ్ డేటా ఎలా స్టోర్ చేయాలి, బిగ్ డేటాలోని రకాలను, బిగ్ డేటా వలన ఉపయోగాలను ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ బిగ్ డేటాను ఉపయోగించుకొని గూగుల్, అమేజాన్, ఫేస్‌బుక్ మొదలైన సంస్థలు ఎక్కువ సమాచారాన్ని తెలియజేయడానికి, విలువైన వస్తువుల సమాచారాన్ని తెలుసుకుని ఆ వస్తువుల రేటింగ్ ఆధారంగా కొనుగోలు చేయడానికి ఉపయోగపడుతోందన్నారు. ఈ బిగ్ డేటా వలన హాస్పిటల్స్‌లో ప్రతి రోగి యొక్క సమాచారం తెలుపుతూ కొన్ని సంవత్సరాలుగా వ్యాధిలో వచ్చే మార్పులను వెంటనే తెలుసుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. అదేవిధంగా బిజినెస్ సెక్టార్లు, బ్యాంకింగ్ రంగాల వారు ఎక్కువ సమాచారాన్ని పొందుపర్చడానికి, తెలుసుకోవడానికి ఇది ఉపయోగపడుతుందన్నారు. బిగ్ డేటాలో హెచ్‌ఓడిడిఓపి అప్లికేషన్ ద్వారా మొబైల్ సమాచారం పొందవచ్చున్నారు. సెమినార్ కన్వీనర్ బి.ఎన్.కళావతి మాట్లాడుతూ... బిగ్ డేటా ప్రాజెక్టు, బిగ్ డేటా అనలైటిక్ కోర్సులు చేసిన వారికి సంవత్సరానికి రూ.1.40 లక్షల నుండి రూ.20 లక్షల వరకు జీతాల రూపంలో పొందే అవకాశం భారతదేశంలో ఉందని తెలిపారు.

ఈ సదస్సులో ప్రత్యేక అతిథిగా ఆచార్య సి.వరదరాజులునాయుడు, ఆచార్య ఎన్.కనకరత్నం, డీన్ ఆచార్య నారాయణప్ప, ఆచార్య సి.లోకనాథరెడ్డి, డా. అమ్ములు, డా. కిరణ్ కుమార్, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



